## గౌరవనీయ డాక్టర్ న్యాయమూర్తి జి. రాధా రాణి

## క్రిమినల్ అప్పీలు నంబరు.462/2022

**ఉత్తర్వులు**:-

అన్యాక్రాంత వినిమయ పత్ర చట్టం ( నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్) (క్లుప్తంగా 'అప చట్టం')లోని సెక్షన్ 138 కింద దాఖలు చేసిన ఫిర్యాదు యస్.టి.సి.నంబరు.2738/2021 అభియోగం నడిపించని కారణంగా 30-03-2022. తేదీన కొట్టివేస్తూ 12వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, హైదరాబాద్ జారీ చేసిన తీర్పును సవాలు చేస్తూ అప్పీలుదారు- ఫిర్యాది ఈ క్రిమినల్ అప్పీలును దాఖలు చేశారు.

2. అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను విన్నాము. 1వ ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది ప్రాతినిధ్యం లేదు.

3. అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను వినిపిస్తూ అప్పీలుదారు కేవలం రెండు వాయిదాలకు మాత్రామే గైహాజరుయ్యరాన్న విషయాన్ని ఉపేక్షించి మూడోసారి కేసు విచారణకు వచ్చినపుడు అప్పీలుదారు గైర్హాజరుయ్యారని ఫిర్యాదును కొట్టివేయడంలో ట్రయల్ కోర్టు తప్పిదానికి పాల్పడిందని విన్నవించారు. కేసు విచారణ 21-01-2022 తేదీకి వాయిదా వేశారు. అయితే కోవిడ్ -19 మహమ్మారి వల్ల మరియు ఈ న్యాయస్థానం జారీ చేసిన సర్క్యులర్ ఆర్.ఓ.సి. నంబరు. 394/యస్.ఓ/2020 తేది.17-01-2022 కారణంగా, కేసు 23-02-2022 తేదీకి వాయిదా పడింది. 23-02-2022 తేదీన అప్పీలుదారు తరపు ప్రతినిధి మిస్టర్

అనిల్ కుమార్ న్యాయస్థానానికి సమయానికి రాలేకపోవడం మరియు ఆయన వచ్చిన సమయాని కల్లా కేసును పిలవడం మరియు 30-03-2022 తేదీకి వాయిదా వేయడం జరిగిపోయాయి. 30-03-2022 తేదిన అప్పీలుదారు తరపు ప్రతినిధి అత్యధిక స్థాయిలో జ్వరంతోను, ఒళ్లు నొప్పులతోను బాధ పడుతుండడంతో ఆయన న్యాయ స్థానానికి హాజరు కాలేకపోయారు. రికార్డులో నమోదు కాబడిన పిటిషన్ దారు తరపు న్యాయవాది కూడా నగరంలో లేకపోవడంతో అప్పీలుదారు-ఫిర్యాది తరపున ప్రాతినిధ్యం లేకపోయింది. అసలు 30-03-2022 తేదిన అప్పీలు దారు- ఫిర్యాది హాజరీ అవసరం లేదు. ఎందుకంటే అప్పటికి నిందితుడు న్యాయస్థానంలో హాజరై నేర శిక్షాస్మృతిలోని సెక్షన్ 251 కింద విచారించబడడం జరగలేదన్న విషయాన్ని న్యాయస్థానం గమనించాల్సింది. 1వ ప్రతివాది- నిందితుడు హాజరీ తర్వాతనే అప్పీలుదారు- ఫిర్యాది హాజరీ తప్పనిసరి. అందువల్ల సదరు ఫిర్యాది కొట్టి వేయడం అన్నది పూర్తి అనధికారమైనదని వివరించారు.

4. ఆయన వాదనలను కొనసాగిస్తూ, విషయాత్మక చెక్కు విలువ 53 లక్షల రూపాయాలని, మరియు భారీ కోఅతలు ఇమిడి ఉన్నాయని మరియు ముఖ్యంగా, అప్పీలుదారు-సొసైటీ సభ్యుల ఆర్థికావసరాలను తీర్చేన ఉద్దేశ లక్ష్యంతో ఏర్పడిందని, మరియు నగదు చెల్లించని సభ్యుల నుంచి నగదును రాబట్టు కోవడంలో దాని సభ్యులకు జవాబు దారీగా ఉందన్న విషయాన్ని ట్రయల్ కోర్టు గమనించడంలో విఫలమయిందని వివరిస్తూ యస్.టి.సి. నంబరు.2738/2021లో 30-03-2022 తేదీన 12వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, హైదరాబాద్ వెలువరించిన తీర్పును రద్దు చేస్తూ అప్పీలును అనుమతించాల్సిందిగా అభ్యర్థించారు.

5. అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ లిమిటెడ్ వర్సెస్ కేశవానంద్ [(1998)1యస్.సి.సి.687] మరియు మహమ్మద్ అజీమ్ వర్సెస్ ఎ.వెంకటేశ్ మరియు ఇంకొకరు [(2002) 7 యస్.సి.సి.726] కేసులలో సర్వోన్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పులను ఆయన ఆధారంగా చేసుకున్నారు.

6. రికార్డు పరిశీలించాము. ఫిర్యాది దారు 30-03-2022 తేదిన గైర్హాజరు కావడంతో ట్రయల్ కోర్టు ఫిర్యాడిదారు దాఖలు చేసిన యస్.టి.సి.ని. కొట్టివేసినట్లుగా రికార్డు ద్వారా తెలుస్తోంది. అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ లిమిటెడ్ కేసులో (పైన ఉదహరించబడిన 1వ నంబరు) ఈ కింది విధంగా తీర్పు నిచ్చింది:

> "17. మొత్తం మీద ఈ సెక్షన్ ను చదివితే దాని ప్రకారం అధికారం వినియోగించుకోవడానికి న్యాయస్థానం పైన రెండు నిర్బంధాలు విధించ బడినట్లు గోచరిస్తోంది. మొదటిది, ఒక విచారణను వాయిదా వేయడం సరైన న్యాయస్థానం భావించిన పక్షంలో మేజిస్ట్రేట్ నిందితుడిని విడుదల చేయ కూడదు. రెండవది, ఆరోజు ఫిర్యాది దారు వ్యక్తిగత హాజరీ అవసరం లేదని మేజిస్ట్రేట్ భావించినపుడు అతన్ని విముక్తి కలిగించి కేసును కొనసాగించే అధికారం మేజిస్ట్రేట్ కు ఉంటుంది. ఫిర్యాది దారు ఒక నిర్ధిష్ట రోజున గైర్హాజరు అవడాన్ని న్యాయస్థానం గమనించినపుడు ఫిర్యాదుదారు వ్యక్తిగత హాజరీ కేసు పురోగతి కోసం ఆరోజున తప్పనిసరా అన్న విషయం కోర్టు పరిశీలించాలి, ఇంకా ఒకవేళ కేసు వాయిదా వేయడానికి సదరు పరిస్థితి కారణం కాకుండా

మారేతర కారణంగా మరో రోజుకి వాయిదా వేసే పరిస్థితి ఎదురైందా అన్నది కూడా పరిశీలించాలి. కేసు వాయిదా వేయడానికి పరిస్థితి సమర్ధించకపోతే, ఫిర్యాదు ను కొట్టివేసి, నిందితుడిని నిర్దోషిగా విడుదల చేసే స్వేచ్ఛా న్యాయ స్థానానికి ఉంది. కానీ ఆ రోజున ఫిర్యాది దారు హాజరీ పూర్తిగా అనవసరమైన పక్షంలో, ఫిర్యాదును తొలగించే దశను అవలంభించడం ఈ సెక్షన్ లో పేర్కొన్న అధికారాన్ని సరియైన రీతిలో ఉపయోగించడం కాకపోవచ్చు. అందు వల్ల నేర సంబంధిత న్యాయ పరిపాలన దెబ్బ తీయకుండా న్యాయ బద్ధంగా, నిష్పక్షపాతంగా వివేచనానుసారం ఉపయోగించాలి.

7. నిర్ణీత తేదిన ఫిర్యాది దారు న్యాయస్థానం ముందు హాజరు కావడం తప్పనిసరి అనడానికి కారణాలను ట్రయల్ కోర్టు కొట్టివేత ఉత్తర్వులో పేర్కొన్నలేదు. అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనల ప్రకారం కేవలం కేసు మూడో సారి విచారణకు వచ్చినపుడు మాత్రమే ఫిర్యాదుదారు గైర్హాజరీ కారణంగా కేసు కొట్టి వేయబడింది.

8. గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం మహమ్మద్ అజీమ్ కేసు (పైన పేర్కొన్న నంబరు.2) లో కూడా ఫిర్యాదుదారు పక్షాన ఒక్కసారి హాజరు కావడంలో వైఫల్యం కారణంగా, ఫిర్యాదును కొట్టివేయడం సరైనది కాదని పేర్కొంది. విషయాత్మక చెక్కు 53 లక్షల రూపాయలకు సంబంధించినది మరియు కేసులో భారీ కొఱతలు ఇమిడి ఉన్నాయని కూడా రికార్డు తెలుపుతోంది. ఫిర్యాది దారు– సొసైటీ దాని సభ్యుల ఆర్థికావసరాలను తీర్చడానికి ఏర్పాటు కావడం వల్ల మరియు డబ్బు చెల్లించని వ్యక్తుల

నుండి మొత్తాలను వసూలు చేయడానికి దాని సభ్యులకు జవాబు దారీగా ఉన్నందున ఫిర్యాదును కొట్టివేయడం వలన ఫిర్యాదు దారుకు పూరించ శక్యం గాని నష్టం కలుగుతుంది. అందువల్ల సవాలు చేయబడ్డ ఉత్తర్వును పక్కన పెట్టి అప్పీలు అనుమతించడం పరిశీలించదగిన సముచిత నిర్ణయంగా భావించబడుతుంది.

9. ఫలితంగా, ఎస్.టి.సి.నంబరు.2738/2021లో 30-03-2022 తేదీన 12వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, హైదరాబాద్ వెలువరించిన తీర్పును పక్కన పెట్టి, అప్పీలు అనుమతిస్తూ తీర్పు చేయడమైనది మరియు ట్రయల్ కోర్టు, ప్రయోజనాల దృష్ట్యా, ఎస్.టి.సి.ని. పునరుద్ధరించాల్సిందిగా ఆదేశించడమైనది. అయినప్పటికిని, అప్పీలు దారు-ఫిర్యాదిదారు కూడా రాబోయే రోజులలో ఈ కేసు విషయంలో తగినంత శ్రద్ధతో వ్యవహరించాల్సిందిగా ఆదేశించడమైనది.

వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే, వాటిని ముగించడమైనది.

____________

న్యాయమూర్తి

డా.జి. రాధారాణి

నంబరు 7, 2022.